# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు



**WANTED** విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745





సంపుటి : 01 | సంచిక : 142 | వరంగల్ | మంగళవారం, 17 ఫిబ్రవరి 2026 | పేజీలు : 02





- అత్యధిక కార్పొరేషన్లు, పురపాలికలు దక్కించుకున్న కాంగ్రెస్
- బీఆర్ఎస్‌కు 18 మున్సిపాలిటీలు
- 11 చోట్ల చైర్మన్ వాయిదా

**హైదరాబాద్, మన చౌరాస్తా :** నగర, పురపాలక సంఘాల ఎన్నికలు ఈసారి ఆసక్తిని కలిగించాయి. పూర్తిస్థాయిలో మెజార్టీ వచ్చిన వాటితో పాటు హంగ్ వచ్చినా కూడా ఎక్కువ చోట్ల కాంగ్రెస్ పార్టీ పాగా వేసి జెండా ఎగరవేసింది. 86 పీఠాలను దక్కించుకుంది. ఐదు కార్పొరేషన్లు, 81 పుర పాలక సంస్థల్లో ఆయా పార్టీ అభ్యర్థులు కూర్చున్నారు. కొత్తగూడెం పీఠం మాత్రం సిపిఐకి దక్కగా.. బారాసకు 18 పురపాలిక సంఘాలు వచ్చాయి. కరీంనగర్ ఖాతాలో కార్పొరేషన్, నారాయణపేట మున్సిపాలిటీలు వెళ్లాయి. రాష్ట్రవ్యాప్తంగా 11 చోట్ల వాయిదా పడ్డాయి. స్వతంత్ర అభ్యర్థి మద్దతు తెలపడంతో వర్ధన్నపేట పురపాలక చైర్మన్ పదవి కాంగ్రెస్ కైవసం తీసుకుంది.




## జనగామ మున్సిపల్ కార్యాలయ పరిసరాల్లో నిషేధాజ్ఞలు

- వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్

**పాలకుర్తి వాణి, హనుమకొండ :** మున్సిపల్ చైర్ పర్సన్ ఎంపిక నేపథ్యంలో జనగామ మున్సిపల్ కార్యాలయ వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేసినట్లు CP సన్‌ప్రీత్ సింగ్ తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణలో మున్సిపల్ కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో బీఎన్ఎస్ 163 ప్రకారం నిషేధాజ్ఞలు విధిస్తున్నట్లు ప్రకటించారు. నేడు ఉదయం 6 గంటల నుంచి రేపు ఉదయం 6 గంటల వరకు ఇవి అమలులో ఉంటాయని, ఐదుగురు అంతకంటే ఎక్కువ మంది గుమిగూడటం నేరమని హెచ్చరించారు.

## సోమేశ్వరాలయంలో రథోత్సవం, బండ్లు తిరుగుట

- కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు, మహా జాతర

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** జనగామ జిల్లా పాలకుర్తిలోని శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు, మహా జాతర కొనసాగుతోంది. భక్తుల రద్దీ ఏకధాటిగా కొనసాగుతోంది. స్వామి వార్ల దర్శనానికి సుమారు 2 గంటల సమయం పడుతుంది. బ్రహ్మోత్సవాలు భాగంగా సోమవారం రథోత్సవం, బండ్లు తిరుగుటకార్యక్రమాన్ని నిర్వహించారు. పాలకుర్తి వీధుల్లో రథోత్సవాన్ని ఊరేగింపుగా చేపట్టారు. ఈవో లక్ష్మీ ప్రసన్న ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించారు. అన్ని శాఖల అధికారులు జాతరలో పాలుపంచుకుంటున్నారు.






సజావుగా స్టేషన్ ఘనపూర్..

## జనగామ వాయిదా

- జనగామలో ఎత్తుకు పైఎత్తులు హై డ్రామా
- కాంగ్రెస్, బీఆర్ఎస్ పోటాపోటీ

2





పాలకుర్తి వాణి
2
epaper.palakurthivani.com
మన పల్లె.. మన ముచ్చట్లు | మంగళవారం, 17 ఫిబ్రవరి 2026



# తొర్రూరు మున్సిపాలిటీ వద్ద ఘర్షణ వాతావరణం

■ బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తల మధ్య బాహా బాహీ

**తొర్రూరు, పాలకుర్తి వాణి :** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మున్సిపల్ కేంద్రం వద్ద ఘర్షణ వాతావరణం నెలకొంది. చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక నేపథ్యంలో సోమవారం రోజంతా హైడ్రామా నడిచింది. కేంద్రంలోపలికి ఎంపీ కావ్య, ఎమ్మెల్యే యశస్విని రెడ్డితో పాటు ఝాన్సీ రెడ్డి ఉండడంతో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఝాన్సీ రెడ్డికి కేంద్రం లోపల ఏం పని అంటూ కార్యకర్తలతో కలిసి ఎర్రబెల్లి నినాదాలు చేయడంతో తోపులాట చోటుచేసుకుంది. పలువురికి స్వల్ప గాయాలయ్యాయి. కేంద్రానికి ముందే దయాకర్ రావు వచ్చారని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. ఇరు వర్గాల ఘర్షణ వాతావరణంలో టిఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తలు ఒకరినొకరు పరస్పరం దాడులకు పాల్పడ్డారు. దయాకర్ రావు వ్యక్తిగత సహాయకుడితో పాటు పలువురు కార్యకర్తలకు స్వల్ప గాయాలయ్యాయి. కేంద్రం వద్ద 144 సెక్షన్ విధించారు. బందోబస్తును మరింత పటిష్టం చేశారు.

**ఉద్రిక్తత నేపథ్యంలో రంగంలోకి ఎస్పీ..**

మున్సిపల్ కార్యక్రమంలో ఇరు వర్గాల మధ్య తీవ్ర ఉద్రిక్తతతో జిల్లా ఎస్పీ శబరీష్ స్వయంగా రంగంలోకి దిగారు. ఆయన పోలీసుల సహకారంతో వారిని చదరగొట్టారు. 144 సెక్షన్ నేపథ్యంలో బందోబస్తును మరింత పటిష్టం చేశారు.

**చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక వాయిదా**

మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక వాయిదా పడింది. నేడు నిర్వహించనున్నారు. దీంతో మళ్ళీ గెలిచిన ఇరు పార్టీల అభ్యర్థులు రహస్య క్యాంపు బాట పట్టారు. ఏదేమైనా ఇవాళ కూడా ఉద్రిక్తతలు, ఘర్షణలు తనకే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి ఈ నేపథ్యంలో పోలీసులు బందోబస్తు చేపట్టనున్నారు.



మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ చైర్మన్ గా వీసారపు ప్రగతి ఎన్నికయ్యారు. ఈ మేరకు సోమవారం ఆమె ప్రమాణ స్వీకారం చేశారు.

## బీఆర్ఎస్‌కే చేర్యాల మున్సిపల్ పీఠం

**పాలకుర్తి వాణి, చేర్యాల :** చేర్యాల మున్సిపల్ పీఠాన్ని బీఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకోగా మున్సిపల్ చైర్ పర్సన్ గా ఆ పార్టీ 6వ వార్డు కౌన్సిలర్ ముస్త్యాల అరుణ బాల నరసయ్య, వైస్ చైర్ పర్సన్‌గా 10వ వార్డ్ కౌన్సిలర్ మేడిశెట్టి ఉమా శ్రీధర్ ఎన్నికయ్యారు. చేర్యాల పట్టణంలోని పాత ప్రభుత్వ ఆసుపత్రి కార్యాలయంలో నోడల్ ఆఫీసర్, డిపిఓ రవీందర్ ఆధ్వర్యంలో సోమవారం ఆ ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికకు బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు ఏడుగురు, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు ఐదుగురు హాజరయ్యారు. ముందుగా 11 గంటలకు నూతనంగా ఎన్నికైన 12 వార్డుల కౌన్సిలర్లతో ప్రమాణ స్వీకారం చేయించారు. మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషములకు చైర్‌పర్సన్, వైస్ చైర్ పర్సన్ ఎన్నిక నిర్వహించారు. చైర్ పర్సన్ గా బీఆర్ఎస్ పార్టీకి చెందిన 6వ వార్డు కౌన్సిలర్ ముస్త్యాల అరుణను 2వ వార్డు కౌన్సిలర్ కమలాపురం గీతాంజలి ప్రతిపాదించగా 9వ వార్డు కౌన్సిలర్ వీరబత్తిని సదానందం బలపరచగా సగానికి పైగా బలం ఉండడంతో అరుణను ఎన్నికను అధికారులు ప్రకటించారు. అదే క్రమంలో వైస్ చైర్‌పర్సన్ పదవికి 10వ వార్డు అభ్యర్థి మేడిశెట్టి ఉమా శ్రీధర్ పేరును 4వ వార్డు కౌన్సిలర్ నిమ్మ సుప్రజా రాజీవ్ రెడ్డి ప్రతిపాదించగా 11వ వార్డు కౌన్సిలర్ ఇజాజ్ అహ్మద్ బలపరచగా సగానికి పైగా బలం ఉండడంతో ఆమెను వైస్ చైర్మన్ గా ప్రకటించారు. అయితే చైర్మన్ ఎన్నిక జరుగుతున్న క్రమంలో బీఆర్ఎస్ పార్టీకి సరిపోయే బలం ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఐదుగురు కౌన్సిలర్లలో 1వ వార్డు కౌన్సిలర్ గా గెలుపొందిన ఒగ్గు వెంకటమ్మ చేతి ఎత్తి ఓటు వేయడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. సమావేశంలో పార్టీ కండువా వేసుకోకపోవడం బీఆర్ఎస్ అభ్యర్థికి ఓటు వేయడంలో పలు అనుమానాలకు తావిచ్చింది. ఎన్నిక అనంతరం అధికారులు అరుణ, ఉమాలతో ప్రమాణ స్వీకారం చేయించారు.

## కబడ్డీ పోటీల్లో నాయకుల సందడి




**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** యువ చైతన్య యూత్ ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి కబడ్డీ క్రీడోత్సవాలు పాలకుర్తిలో నిర్వహించారు. ఈ పోటీలను ప్రముఖ కాంట్రాక్టర్ వర్రే వెంకన్న, గ్రామ పంచాయతీ 1వ వార్డ్ సభ్యులు కత్తుల నరేష్ యాదవ్, సీనియర్ జర్నలిస్టు చారగుండ్ల శివ పాల్గొని తిలకించారు.

## నేడు పాలకుర్తి గ్రామసభ

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** గ్రామపంచాయతీ ఆవరణలో సాధారణ గ్రామసభ మంగళవారం నిర్వహించనున్నారు. ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ స్థాయి అధికారులు, అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ అధికారులు, స్కూల్ హెడ్ మాస్టర్స్, టీచర్స్, లైన్ మెన్, హెల్త్ డిపార్ట్మెంట్ ANM, ఆశాలు, రేషన్ డీలర్ లు,అంగన్వాడీ టీచర్స్, ఫీల్డ్ అసిస్టెంట్, పోస్ట్ ఆఫీస్ అధికారులు, మహిళ సంఘం అధ్యక్షులు,VOA లు హాజరుకావాలని పంచాయతీ పాలకవర్గ సభ్యులు తెలిపారు.




# సజావుగా స్టేషన్ ఘనపూర్.. జనగామ వాయిదా

■ జనగామలో ఎత్తుకు పైఎత్తులు హై డ్రామా

**జనగామ, పాలకుర్తి వాణి :** జనగాం, స్టేషన్ ఘనపూర్ మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొందిన నూతన పాలకవర్గ సభ్యులచే ప్రిసైడింగ్ ఆఫీసర్ లు, రెవెన్యూ డివిజనల్ అధికారులు గోపీరామ్, డిఎస్ వెంకన్న ప్రమాణ స్వీకారం చేయించారు. స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ కి సంబందించి చైర్మన్ గా తాటికొండ వినయ్ కుమార్ ను గుర్రం హరినాథ్ ప్రతిపాదించగా బొల్లు లక్ష్మి బలపరిచారు. అలాగే వైస్ చైర్పర్సన్ గా రాజమ్మ నీల ను పొన్న రవి ప్రతిపాదించగా అంగడి రజిత బలపరిచారు. ఈ ఇద్దరిని ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం మెజార్టీ సభ్యులు ఎంచుకున్నారు. డిఎస్ వెంకన్న ప్రమాణ స్వీకారం చేయించి, సంబంధిత ధ్రువపత్రాలను వారికి అందించారు. నేడు జనగామ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ ఎన్నిక జనగాం మున్సిపాలిటీ కి సంబందించి చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ ఎన్నిక నిర్వహణ కి అనుకూల పరిస్థితులు లేకపోవడం తో ప్రిసైడింగ్ అధికారి, రెవెన్యూ డివిజనల్ అధికారి గోపీరామ్ నేటికి ఎన్నికని వాయిదా వేశారు.





Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341